క్లుప్తంగా

రైతు ధర్నాను జయప్రదం చేయాలి



డిచ్‌పల్లి: మండల కేంద్రంలో నేడు బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రైతు ధర్నాను జయప్రదం చేయాలని పార్టీ నేతలు కోరారు. డిచ్‌పల్లిలో బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రైతన్నలకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ అందే వరకు రైతులకు అండగా బీఆర్‌ఎస్ పోరాటం చేస్తుందన్నారు. నాయకులు దాసరి లక్ష్మీనర్సయ్య, శక్కరికొండ కృష్ణ, నల్లవెల్లిసాయిలు, ఒడ్డెం నర్సయ్య, నీరడి పద్మారావు, నయీం, నడిపన్న, అంజయ్య, ప్రమోద్, జాకీర్, సుదాం తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



జక్రాన్‌పల్లి: ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. జక్రాన్‌పల్లిలో ఎల్‌ఆర్‌ఎస్‌లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుడి ప్లాటును బుధవారం ఆయన పరిశీలించారు. ఎల్‌ఆర్‌ఎస్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు వివరించారు. డీపీవో తరుణ్‌కుమార్, డీఎల్‌పీవో శివకృష్ణ, ఎంపీడీవో సతీష్ కుమార్, ఎంపీవో యూసుఫ్‌ఖాన్, ఆర్‌ఐ ప్రవీణ్‌కుమార్, ఏఈ సిద్ధార్థరెడ్డి, కార్యదర్శి గంగాధర్ ఉన్నారు.

కృష్ణాష్టమి వేడుకలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



నిజామాబాద్ రూరల్: ఇస్కాన్ కంఠేశ్వర్ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించనున్న కృష్ణాష్టమి వేడుకలకు హాజరుకావాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని నిర్వాహకులు కోరారు. ఈమేరకు బుధవారం ఆయనకు ఆహ్వానపత్రికను అందజేశారు. నగరంలోని విజయలక్ష్మి గార్డెన్స్‌లో వేడుకలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కేంద్రం నిర్వాహకులు రామానంద ప్రభుదాస్, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

జీతాలు చెల్లించాలి



ఇందల్వాయి: తమకు జీతాలను వెంటనే చెల్లించాలని మిషన్ భగీరథ కార్మికులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు బుధవారం ఇందల్వాయిలోని మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రం ఆవరణలో నిరసన చేపట్టారు. ఆరు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని, అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమ జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాని డిమాండ్ చేశారు.

తీర్పును సుప్రీంకోర్టు వెనక్కి తీసుకోవాలి



నిజామాబాద్‌నాగారం: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకోవాలని మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం వారు నగరంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. సంఘం జిల్లా అధ్యక్షుడు స్వామిగౌడ్, దేవిదాస్, ఎడ్లనాగరాజు, శంకరయ్య, గంగాధర్, భూమయ్య, దేవయ్య, రాజేష్, రాజారావు, అనంతయ్య, గంగాదర్, రాజు ఉన్నారు.

జడ్జికి అభినందన



ఖలీల్‌వాడి: నిజామాబాద్ జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా బాధ్యతలు స్వీకరించిన వడ్డి హరికుమార్‌ను బుధవారం పలువురు న్యాయవాదులు, అధికారులు కలిసి అభినందనలు తెలిపారు. జిల్లా న్యాయసేవ అధికార సంస్థ లా ఆఫీసర్స్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్‌గౌడ్, రాజ్ కుమార్ సుబేదార్, ఉదయకృష్ణ, ప్రమోద్, న్యాయవాదులు తదితరులు ఉన్నారు.



అధ్వానంగా ఉన్న రోడ్డు



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న పేదలు (ఫైల్)



స్థానికులు సొంత డబ్బులతో వేసుకున్న చేతిపంపు

కెనాల్‌కట్ట వాసులను పట్టించుకునే వారేరి?

- నగరం నడిబొడ్డున చిమ్మచీకట్లో జీవనం
- కనీస సౌకర్యాలు కల్పించని అధికారులు
- ఇబ్బందులతో స్థానికుల సతమతం

కార్పొరేషన్ రిపోర్ట్

నిజామాబాద్‌నాగారం: వారంతా పేదలు.. రెక్కాడితేగాని డొక్క నిండని పరిస్థితి.. ఏళ్ల తరబడిగా నగరంలోని కెనాల్‌కట్ట వెంబడి చిన్నచిన్న గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు. చుట్టుపక్కల ఇళ్లలో పాచీ పనులు చేస్తు వచ్చిన అరకొర డబ్బులతో కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో ఇక్కడే ఇళ్ల నిర్మించుకోవాలని అధికారులు పొజిషన్ సర్టిఫికెట్‌లు సైతం ఇచ్చారు. కానీ కనీస సౌకర్యాలను కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో వారు నిత్యం ఇబ్బందులు పడుతూ జీవనం సాగిస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

నగర శివారులోని గూపన్‌పల్లి కెనాల్ కట్టపై సుమారు పదుల సంఖ్యలో పేద కుటుంబాలు ఏళ్ల క్రితం నుంచే చిన్నచిన్న గుడిసెలు, రేకుల షెడ్లు వేసుకొని సాగిస్తున్నారు. కానీ వారికి విద్యుత్ మీటర్లు, రోడ్డు సౌకర్యం, మంచి నీటి సరఫరా, ఇంటి నంబర్లు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీటి సౌకర్యం లేకపోవడంతో ఇటీవల స్థానికులు స్వతహాగా చేతిపంపు బోరుబావి వేసుకున్నారు. కరెంట్ సరఫరా లేకపోవడంతో వైర్లకు కొండ్లు తగిలేసి, వాటి ద్వారా చిన్నపాటి విద్యుత్‌దీపాల మధ్య జీవనం సాగిస్తున్నారు. 2005లో అప్పటి ప్రజాప్రతినిధులు, అధికారుల సూచన మేరకు సుమారు 82 కుటుంబాలకు పొజిషన్ సర్టిఫికేట్ జారీ చేశారు. ఒక్కొక్కరికి 60 గజాల చొప్పున భూమిని కేటాయించారు. ఇందుకు సంబంధించిన పత్రాలు సైతం ఉన్నాయి. కానీ మున్సిపాలిటీ నుంచి ఎలాంటి ఇంటి నంబర్లు కేటాయించడం లేదని, కరెంట్ మీటర్లు సైతం జారీ చేయడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



కెనాల్‌కట్ట వద్ద పేదలు ఏర్పాటుచేసుకున్న గుడిసెలు

పాలకులకు విన్నవించినా..

తమకు ఇంటినంబర్లు, విద్యుత్ మీటర్లు, రోడ్లు, నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని పలుమార్లు కలెక్టర్, కమిషనర్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేలకు పేదలు విన్నవిస్తూనే ఉన్నారు. ఈ నెల 12న సైతం మున్సిపల్ కమిషనర్ మంద మకరందుకు ప్రజావాణిలో విన్నవించినట్లు తెలిపారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ పలుమార్లు సందర్శించి సంబంధిత విద్యుత్ అధికారులతో మాట్లాడినా విద్యుత్ మీటర్లు మాత్రం ఏర్పాటు చేయకపోవడంపై పేదలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో నాయకులు హామీలు ఇస్తూ, ఎన్నికల తర్వాతా తమకేమీ తెలియనట్లు నటిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి, సమస్యలను పరిష్కరించాలని పేదలు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి..

ఇక్కడే పుట్టి, ఇక్కడే పెరిగాం. కెనాల్‌కట్టే మా జీవనాధారం. ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ఓటర్‌ఐడి అన్ని ఉన్నాయి, కానీ మా గుడిసెలకు ఇంటి నంబర్లు లేవు. విద్యుత్ మీటర్లు లేవు. మంచినీటి సదుపాయం లేదు. మా సమస్యలపై 30 ఏళ్లుగా ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవిస్తూనే ఉన్నాం. అయినా సమస్యలు పరిష్కారం కావడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలి.

– పాండురంగం, స్థానికుడు

నిందితులను కఠినంగా శిక్షించాలి





మోపాల్‌లో మహిళల కొవ్వొత్తుల ర్యాలీ.. నగరంలో నిరసన తెలుపుతున్న జూనియర్ డాక్టర్లు

నిజామాబాద్‌నాగారం/మోపాల్/నిజామాబాద్‌అర్బన్: కలకత్తాలో వైద్యురాలి హత్యాచారం ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు నగరంలో బుధవారం నిందితుల దిష్టిబొమ్మను దహనం చేశారు. అలాగే మోపాల్‌లో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నగరంలోని జీజీహెచ్ జూనియర్ డాక్టర్లు వినూత్న నిరసన చేపట్టారు. విధులు బహిష్కరించి జీజీహెచ్ ఎదుట బైటాయించారు. రాత్రి ర్యాలీ చేపట్టారు. వేణుమాల్ షాపింగ్‌కాంప్లెక్సులో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమారాజ్, జూనియర్ డాక్టర్ల సంఘం ప్రతినిధులు ప్రణయ్, రమ్య, నితిన్, ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రతిమారాజ్

ఆధ్యాత్మికం

ముత్యాల తలంబ్రాల పంపిణీ



నిజామాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని కోటగల్లి హనుమాన్ ఆలయంలో బుధవారం శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు భక్తులతో రామనామ స్మరణ చేయించారు. అనంతరం భక్తులకు భద్రాచల ముత్యాల తలంబ్రాలను పంపిణీ చేశారు. ఆలయ అర్చకులు విష్ణు పంతులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా వేదసప్తాహ యజ్ఞం



నిజామాబాద్‌రూరల్: నగరంలో బుధవారం ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో శ్రావణ వేద సప్తాహ యజ్ఞం నిర్వహించారు. పౌర్ణమి నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆదివారం వరకు కొనసాగుతుందని నిర్వాహకులు సేర్ల దయానంద్ తెలిపారు.

అన్నదాతలు ఆందోళన చెందవద్దు







రాంపూర్‌లో రైతులకు అవగాహన కల్పిస్తున్న రాజేంద్రకుమార్.. సిరికొండలో దరఖాస్తులు అందజేస్తున్న రైతులు.. తిర్మన్‌పల్లిలో..

- అర్హులందరికీ రుణమాఫీ కోసం కృషి
- నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్
- పలు గ్రామాల్లో రైతుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

డిచ్‌పల్లి/సిరికొండ/జక్రాన్‌పల్లి/నిజామాబాద్‌రూరల్/మోపాల్: పంట రుణమాఫీ రాని రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్ తెలిపారు. రైతులకు రుణమాఫీ కోసం నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో బుధవారం సంబంధిత అధికారులు అవగాహన సమావేశాలు, దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు. డిచ్‌పల్లి మండలం రాంపూర్ గ్రామ రైతువేదికలో బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆర్డీవో హాజరై, మాట్లాడారు. రుణమాఫీ కోసం రైతులు దరఖాస్తులను అధికారులకు అందజేయాలన్నారు. దరఖాస్తులను పరిశీలించిన తర్వాత వ్యవసాయాధికారులు ఇంటింటికి వచ్చి పూర్తి సమాచారం సేకరించి అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తించేలా చూస్తారని తెలిపారు. సిరికొండలోని రైతు వేదికలో ఏఈవో నోడల్ అధికారి కృష్ణారెడ్డికి రైతులు దరఖాస్తులను అందజేశారు. మంగళవారం 197 మంది, బుధవారం 176 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నట్లు నోడల్ అధికారి తెలిపారు. జక్రాన్‌పల్లి మండలంలోని పడకల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. పడకల్‌లో కొనసాగుతున్న దరఖాస్తుల ప్రక్రియను తహసీల్దార్ కిరణ్మయి పరిశీలించారు. రూరల్ మండలంలోని తిర్మన్‌పల్లి రైతువేదికలో ఏఈవో జ్ఞానేశ్వర్‌రెడ్డి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మోపాల్ మండలంలోని మంచిప్ప రైతువేదికలో రుణమాఫీపై రైతులకు మండల వ్యవసాయాధికారి సౌమ్య అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేశారు. రూ.2లక్షలపైన రుణం ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవద్దని, రెండు, మూడు రోజుల్లో ఆ విషయంలో స్పష్టత వస్తుందని తెలిపారు. రుణమాఫీ కాని రైతులు రైతు వేదికల్లో వ్యవసాయాధికారులకు దరఖాస్తులు అందజేయాలన్నారు.



పడకల్‌లో..

సంక్షిప్తం

నగరంలో వర్షం

నిజామాబాద్‌అర్బన్: నగరంలో బుధవారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం గంటపాటు వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. బోధన్ రోడ్డుపై వర్షపు నీరు భారీగా నిలిచింది. భారీ వర్షంతో ట్రాఫిక్ స్తంభించింది. మున్సిపల్ కమిషనర్ మకరంద్ స్పందించి బోధన్ రోడ్డులోని వర్షపు నీటిని తొలగింపజేశారు. ఎల్లమ్మగుట్టలోని ప్రధాన డ్రెయినేజీ పనులను పరిశీలించారు.

టీపీటీఎఫ్ సభ్యత్వ నమోదు

నిజామాబాద్‌అర్బన్: నిజామాబాద్ సౌత్, నిజామాబాద్ రూరల్ మండలంలో బుధవారం టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదును సంఘ ప్రతినిధులు నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ కుమార్, జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ల సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కార్యదర్శులు మల్లేషం, ఇబ్రహీం, అరవింద్ పాల్గొన్నారు.

'అమ్మ పేరు మీద మొక్క నాటుదాం'

ఇందల్వాయి: వన మహోత్సవంలో భాగంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా జరిగే 'నాటుదాం ఒక చెట్టు–అమ్మ పేరు మీద' అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో అనంత్ రావు అన్నారు. ఈ అంశంపై మండల పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లు, పంచాయతి కార్మికులతో బుధవారం అవగాహన సమవేశం నిర్వహించారు. ప్రతిఒక్కరూ అమ్మ పేరు మీద మొక్క నాటాలన్నారు.

ఆర్థికసాయం అందజేత



సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామానికి చెందిన సందీప్‌గౌడ్ ఇటీవల దుబాయ్‌లో మృతి చెందాడు. గ్రామానికి చెందిన గౌడ సంఘం, కౌండిన్య యూత్ సభ్యులు బుధవారం మృతుడి కుటుంబ సభ్యులకు రూ. యాభై వేల ఆర్థికసాయం అందజేశారు.

విద్యార్థులకు షూస్ వితరణ



జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు బుధవారం షూస్‌లను దాతల సాయంతో ఎంఈవో శ్రీనివాస్ వితరణ చేశారు. దాతలు పాఠశాల పూర్వ విద్యార్థులు రమేష్, గంగారెడ్డి, కనక రాజేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



నిజామాబాద్ రూరల్: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తిర్మన్‌పల్లి పీహెచ్‌సీ ఎంఎల్‌హెచ్‌పీ అఖిల్‌అలీ తెలిపారు. గ్రామంలో బుధవారం ఆయన రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అలాగే పలు సలహాలు, సూచనలు చేశారు. ఏఎన్ఎం ప్రకాశిని, శివలీల, సూపర్‌వైజర్ మధుకర్, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

నేటి చిత్రం..



పాలిటెక్నిక్ కళాశాలలోని ఓపెన్ జిమ్‌లో ధ్వంసమైన ఫ్లోరింగ్, పరికరాలు

ఓపెన్ జిమ్‌పై పట్టింపేదీ?

నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలోని పలు వార్డుల్లో ప్రజల సౌకర్యార్థం అధికారులు ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశారు. కానీ వాటిని పట్టించుకునేవారు లేకపోవడంతో పరికరాలతోపాటు కింద ఫ్లోరింగ్ ధ్వంసమవుతున్నాయి. దీంతో ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోలేకపోతున్నారు. అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

నగరంలో కమిషనర్ పర్యటన



నిజామాబాఅర్బన్: నగరంలోని 39వ డివిజన్‌లో మున్సిపల్ కమిషనర్ మకరంద్ పర్యటించారు. అభివృద్ధి పనులు, డివిజన్‌లో నెలకొన్న సమస్యలను అధికారులతో కలిసి పరిశీలించారు. కార్పొరేటర్ లలితకృష్ణ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

నియామకం



పల్నాటి కార్తీక్



యాదాల నరేష్

సుభాష్‌నగర్: బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నగరానికి చెందిన పల్నాటి కార్తీక్, 5వ డివిజన్‌కు చెందిన యాదాల నరేష్ నియమితులయ్యారు. ఈమేరకు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్ మంగళవారం హైదరాబాద్‌లో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. యువ మోర్చా బలోపేతం, పార్టీ ఎదుగుదలకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వారు తెలిపారు.

నాన్ లే-అవుట్ వెంచర్లపై చర్యలు తీసుకోవాలి

సుభాష్‌నగర్: నగరంలోని మైనారిటీ ఏరియాల్లో నాన్ లే-అవుట్ వెంచర్లు వెలుస్తున్నాయని, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సయ్యద్ ఖైసర్ కోరారు. ఈమేరకు బుధవారం నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఆయన వినతిపత్రం అందజేశారు. ఖైసర్ మాట్లాడుతూ.. నగరంలోని మాలపల్లి, హషిమ్‌కాలనీ, ఎస్‌ఆర్‌ఐ కాలనీ, హైమద్‌పురా, ముస్తాయిద్‌పురా, తదితర కాలనీల్లో అక్రమ వెంచర్లు ఏర్పాట్లు చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు రూ.కోట్లు గడిస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ అధికారులు వాటిని గుర్తిస్తున్నా, చర్యలు తీసుకునేందుకు వెనకడుగు వేస్తున్నారన్నారు. ఈవిషయమై టీపీఓ సత్యనారాయణ ఫోన్లో సంప్రంచగా, త్వరలోనే చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు ఖైసర్ తెలిపారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	160
	(కిలోకు)	లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,300	వెండి (కిలో)	89,000
22 క్యారెట్స్	68,542		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	గాజరుగడ్డ	35	50
బెండకాయ	15	30	పచ్చిమిర్చి	20	40
బీరకాయ	30	60	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	50	70	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	60	గోబిపువ్వు	40	60
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	50	80	చామగడ్డ	50	70
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	40	60
పుదీనా	70	90	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	70			

– సుభాష్‌నగర్

డిచ్‌పల్లిలో వైద్యశిబిరం



డిచ్‌పల్లి: డిచ్‌పల్లి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో బుధవారం వృద్ధాప్య వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ.. ప్రజలు ఆయుర్వేద వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈసందర్భంగా పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించారు. వైద్యులు మాధవి, డాక్టర్ సుశాంత్ రెడ్డి, డాక్టర్ సందీప్, ఆయుష్ డీపీఎం వందన రెడ్డి, ఆయుష్ విభాగం ఫార్మాసిస్టులు దోర్నాల మురళి, ధనలక్ష్మి, నవనీత, రమేష్, మజీద్ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ల అందజేత

ఖలీల్‌వాడి: గతంలో బాధితులు పోగొట్టుకున్న ఫోన్లను బుధవారం ఆరో టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై మొగిలయ్య అందజేశారు. ఫోన్లను పోగొట్టుకున్న, చోరీకి గురైన బాధితులు పోలీసులను సంప్రదించాలన్నారు.

బాధ్యతల స్వీకరణ

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి ఎస్సైగా మహమ్మద్ షరీఫ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా పని చేసిన మహేష్ బదిలీపై నగరంలోని త్రీ టౌన్‌కు వెళ్లారు. నిర్మల్ జిల్లా బైంసా ఎస్సైగా పని చేసిన షరీఫ్ బదిలీపై డిచ్‌పల్లికి వచ్చారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	తంగలాన్ (తెలుగు) - 10.25, 1.25, 7.25, 10.30 మిస్టర్ బచ్చన్(తెలుగు) - 4.25
స్క్రీన్-2	ఇంద్ర (తెలుగు) - 10.05 డబుల్ ఇస్మార్ట్ (తెలుగు)-1.20, ఆయ్(తెలుగు)-4.30 స్త్రీ-2 (హిందీ) - 7.30, 10.25
స్క్రీన్-3	ఇంద్ర (తెలుగు) - 12.55, 7.05 స్త్రీ-2 (హిందీ) - 4.10 ఆయ్ (తెలుగు) - 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	స్త్రీ-2 (హిందీ) -12.30, 3.45, 7.00, 10.15
స్క్రీన్-2	శంకర్‌దాదా ఎంబీబీఎస్ (తెలుగు) - 12.00, 7.00, తంగలాన్ (తెలుగు) - 3.40, ఇంద్ర (తెలుగు)- 10.40
స్క్రీన్-3	స్త్రీ-2 (హిందీ) - 10.00, ఆయ్ (తెలుగు) - 1.15, ఖేల్ ఖేల్ మే (హిందీ) - 4.20, తంగలాన్ (తెలుగు) - 7.20, మిస్టర్ బచ్చన్ (తెలుగు) - 10.40
స్క్రీన్-4	డబుల్ ఇస్మార్ట్ (తెలుగు)-1.00, కమిటీ కుర్రోళ్లు (తెలుగు) - 4.25, ఆయ్ (తెలుగు)-7.40, వేదా(హిందీ)- 10.45
దేవి	కమిటీ కుర్రోళ్ళు - 11.15 , 2.15 ఆయ్ (తెలుగు)-6.15,9.15
నటరాజ్	ఇంద్ర (తెలుగు)- 11.30, 2.30, స్త్రీ-2 (హిందీ) - 6.30, 9.30
విజయ్	మిస్టర్ బచ్చన్(తెలుగు)
లలితామహల్	డబుల్‌ఇస్మార్ట్(తెలుగు)